సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-09-2025, గురువారం

# వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు




.ముఖ్యంగా ఉపరితల ఆవర్తనం ప్రభావం కారణంగా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు.

.రాబోయే మూడు రోజులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు

.ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా పలు రహదారులపై నీరు నిలిచిపోయింది.

**హైదరాబాద్, సెప్టెంబర్11:** తెలంగాణలో వాతావరణ పరిస్థితులు మళ్లీ మారుతున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజా హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఈ రోజు నుండి వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా ఉపరితల ఆవర్తనం ప్రభావం కారణంగా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు. ఈ క్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు వర్షపాతం హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. ఇప్పటికే వాతావరణ శాఖ ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అక్కడి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలిపోవాలని సూచన ఇచ్చింది. ఎల్లో అలర్ట్‌నేడు ఉమ్మడి ఆదిలాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. శుక్రవారం (సెప్టెంబర్ 12) ఉమ్మడి వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లో వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోయే అవకాశం ఉంది. ప్రజలు తమ ప్రయాణాలను జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. భారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల వర్షంబుధవారం హైదరాబాద్ నగరంలో పలుచోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉన్నఉక్కపోతకు ఈవర్షంకాస్త ఉపశమనం కలిగించింది. ప్రధానంగాతిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ, పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి వంటి ప్రాంతాలలో వర్షం పడింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా పలు రహదారులపై >>2

## హైదరాబాద్ కు హైస్పీడ్ కనెక్టివిటీ రైళ్లు!



**హైదరాబాద్, సెప్టెంబర్11:** తెలంగాణలో మూడు కొత్త హైస్పీడ్ రైలు మార్గాలు-అభివృద్ధి దిశగా మరో అడుగు తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక వసతులను బలోపేతం చేయడానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో అనుసంధానించేందుకు మూడు హైస్పీడ్ రైలు మార్గాల ప్రాజెక్టులకురంగంసిద్ధమైంది. ఈమార్గాలుచెన్నై, బెంగళూరు, అమరావతి నగరాలను లక్ష్యంగా చేసుకున్నాయి. బుల్లెట్ రైలు తరహా వేగవంతమైన ఈ మార్గాలు పూర్తికావడం ద్వారా హైదరాబాద్‌కి జాతీయస్థాయిలో మరింతప్రాధాన్యం లభించనుంది. చెన్నై-హైదరాబాద్‌హైస్పీడ్ కారిడార్ ఇప్పటికే చెన్నై-హైదరాబాద్ రైలు మార్గానికి సంబంధించిన ప్రణాళికలు ఖరారయ్యాయి. సాధారణంగా కాజీపేట మీదుగా వెళ్లే మార్గం కాకుండా, నార్కట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ మీదుగా కొత్త అలైన్‌మెంట్‌ను తుదికరించారు. ఈ మార్గంలో >>2

## చార్లీ హత్యతో అమెరికాలో తీవ్ర కలకలం




**వాషింగ్టన్, సెప్టెంబర్11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడు, కన్సర్వేటివ్ రాజకీయ కార్యకర్త చార్లీ కిర్క్ (32) దారుణహత్య గురయ్యారు. ఉటాకౌంటీలోని వర్సిటీలో ఆయనప్రసంగిస్తున్న సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆయనను తుపాకీతో కాల్చాడు. దీంతో రక్తపు మడుగులో ఆయన అక్కడిక్కడే కుప్పకూలిపోయారు. ఈ ఘటన యావత్ అమెరికాను దిగ్భ్రాంతికి గురి చేసింది. అయితే భారతదేశంపై తీవ్ర విద్వేషాన్ని కలిగిన చార్లీ హత్య తీవ్ర కలకలానికి కారణమైంది. చార్లీ కిర్క్ మరణంతో తీర్చచర్చలు చార్లీ కిర్క్ మరణం అమెరికాలో రాజకీయ హింసపై తీవ్ర చర్చకు దారి తీసింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ పై కాల్పులు జరగగా, ఆ తర్వాత ఇలాంటి, దాడులు మూడు నాలుగు జరిగాయి. అయితే కిర్కు చంపేంత పగ, కోపం ఎవరికి ఉన్నాయనే ప్రశ్నలు సర్వత్రా నెలకొన్నాయి. కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి, తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు కాల్చిన వ్యక్తి ఎవరో నిర్ధారించబడలేదు. అలాగే కారణం కూడా తెలియరాలేదు. కొంతమంది పేర్లుసోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నప్పటికీ, వాటిని అధికారులు ఇంకా ధృవీకరించలేదు. ఎఫ్బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపిన వివరాల ప్రకారం, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. కానీ ఆ వ్యక్తి పేరు, వివరాలు వెల్లడించలేదు. అదే సమయంలో ఉటాకౌంటీ వర్సిటీ వద్ద ఒక వృద్ధ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. భారతీయులపై విద్వేషం కాగా చార్లీ కిర్క్ భారతీయ వలసదారులపై అమెరికా ఈజ్ ఫుల్ అంటూ ఆ మధ్య ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రపాయి. భారత్ నుంచి వలస వచ్చినవాళ్లు అమెరికన్ల, ఉద్యోగాలను కబ్జా చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారాయన. దీనిపై ఇండో అమెరికన్ కమ్యూనిటీ, టెక్ కమ్యూనిటీల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఆయన తొలి నుంచి అమెరికన్ ఫస్ట్ భావజాలం ప్రదర్శిస్తుండడంతో ఆ సమయంలో అక్కడి యువత ఆయనకు అండగా నిలబడింది. ఈక్రమంలో భారతీయులకు వీసాలు ఇవ్వొద్దంటూ ఆయన చేసిన పోస్ట్ వైరల్ గా మారింది. భవనంలో దాక్కుని కిర్క్ కాల్పులు హత్యకు గురైన చార్లీ కిర్క్ మృతిపై అమెరికా ఎఫ్బీఐ దర్యాప్తు మొదలుపెట్టింది. కిర్క్ మాట్లాడుతున్న ప్రాంతానికి 100 గజాల దూరంలో ఉన్న భవనం రూఫప్ నుంచి కాల్పులు జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఘటన సమయంలో ఆ భవనం మీద దుండగుడు దాక్కొన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. చార్లీ కిర్క్ ఇటీవల యేసుక్రీస్తు గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. యేసుక్రీస్తు తనను రక్షించాడు, బైబిల్ సత్యవేదం >>2

## బతుకమ్మ సంబరాలు జిల్లాకు రూ.30లక్షలు



**హైదరాబాద్, సెప్టెంబర్11:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఈసారి కూడా అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం నిధులను భారీగా కేటాయించింది. ప్రతి జిల్లాకు రూ.30 లక్షలు చొప్పున, మొత్తం రూ. 1.20 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులు బతుకమ్మ సంబరాలను మరింత ఘనంగా నిర్వహించడానికి ఉపయోగపడతాయి. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడమే ఈ కేటాయింపుల ప్రధాన లక్ష్యం. ప్రత్యేక కార్యక్రమాలు, గిన్నిస్ రికార్డ్ ప్రయత్నం ఈ ఏడాది బతుకమ్మ వేడుకలు సెప్టెంబర్ 21న వరంగల్‌లోని వేయిస్తంభాల గుడిలో జరిగే సంబరాలతో ప్రారంభమవుతాయి. ఈ ప్రారంభ వేడుకలు సాంప్రదాయబద్ధంగా, అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈసారి వేడుకల్లో ముఖ్యంగా చెప్పుకోవలసింది, గిన్నిస్ రికార్డ్ కోసం చేసే ప్రయత్నం. సెప్టెంబర్ 28న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో దాదాపు 10 వేల మంది ఆడపడుచులు ఒకేసారి బతుకమ్మ ఆడనున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నం బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను అంతర్జాతీయంగా చాటిచెబుతుంది. ట్యాంక్‌బండ్‌పై ముగింపు వేడుకలు బతుకమ్మ సంబరాలు సెప్టెంబర్ 30నహైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై జరిగే ప్రత్యేక కార్యక్రమాలతో ముగియనున్నాయి. ఈ రోజున బతుకమ్మలను నిమజ్జనం చేసి పండుగకు ఘనంగా వీడ్కోలు పలుకుతారు. ఈ ముగింపు వేడుకలు అశేష జన సందోహం మధ్య కన్నుల పండువగా జరుగుతాయి. ప్రభుత్వం బతుకమ్మకు ఇంత ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడాలని, భవిష్యత్ తరాలకు వాటిని అందించాలని కృషి చేస్తోంది. ఈ వేడుకలు ప్రజల్లో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయి.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత




**రంగారెడ్డిజిల్లా, సెప్టెంబర్11:** శంషాబాద్ విమానాశ్రయం భద్రత అధికారులు బుధవారం రూ.14కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి 13.9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని హైదరాబాదు చెందిన సయ్యద్ రిజ్వీగా భద్రత అధికారులు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకున్నారు. రూ.14 కోట్లు ఉంటుందని అంచనా వేశారు గంజాయి విలువ రూ.14 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి రవాణా కట్టడికి ప్రయత్నిస్తున్నప్పటికి రాష్ట్రంలో తరుచు గంజాయి, డగ్స్ దందాలు వెలుగు చూస్తున్న తీరు సమస్య తీవ్రతను చాటుతుందంటున్నారు నిపుణులు. ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్‌లో రూ.12వేల కోట్ల డ్రగ్స్ పట్టుకోవడం చూస్తే రాష్ట్రంలో మరింత భద్రత పెంచే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.




## బంగారం ధరలు ఇవాళ్టి పరిస్థితి సెప్టెంబర్ 11, గురువారం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్11:** సెప్టెంబర్ 11వ తేదీ గురువారం బంగారంధరలు స్వల్పంగా తగ్గాయి. 24క్యారెట్ల 10గ్రాముల బంగారంధర 1,11,600గా, 22క్యారెట్ల 10 గ్రాముల ధర1,01,100గా ఉంది. 11/09/2025) ఒకకిలో వెండిధర1,28,600 పలికింది. అయినప్పటికీ బంగారం ధర ఇంకా ఆల్‌టైమ్ రికార్డు సమీపంలోనే కొనసాగుతోందని నిపుణులుచెబుతున్నారు. నిన్నటి >>2

## 21వ తేదీన సూర్య గ్రహణం



**విజయవాడ, సెప్టెంబర్11:** ఈ నెల ఏడవ తేదీన భారత్ సహా అనేక దేశాలను కనువిందు చేసిన సంపూర్ణ చంద్ర గ్రహణం గురించి ప్రజలు ఇంకా మరచిపోక ముందే ఇదే నెల 21వ తేదీన సూర్య గ్రహణం ఏర్పడనుంది. భాద్రపద అమావాస్య రోజున సూర్య గ్రహణం ఏర్పడడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. ఈ అమావాస్య రోజున హిందువులు పితృకర్మలు చేయడం ఆనవాయితీ. ఇదే రోజున సూర్య గ్రహణం సంభవించబోతోంది. అయితే ఈగ్రహణం భారత్ లో కనిపించడంలేదు. భారత కాలమానం ప్రకారం భారత కాలమానం ప్రకారం రాత్రి 10.59గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారూజామున 3.23 గంటల వరకు ఈ గ్రహణం వుంటుంది. ఈ ఏడాది చివరి సూర్య గ్రహణం ఇదే కావడం గమనార్హం. దీని తరువాత 2027 ఆగస్టు రెండవ తేదీన సంపూర్ణ సూర్య గ్రహణం ఏర్పడనుంది, కాగా ఈ నెల 21వ తేదీన సంభవించనున్న సూర్య గ్రహణంఆస్ట్రేలియా, న్యూజీలాండ్, అట్లాంటిక్, అంటార్కిటికా, పసిఫిక్ మహా సముద్రం ప్రాంతాలలోనే కనిపించనుంది. ఈగ్రహణం ఉత్తర ఫల్గుణి నక్షత్రంలో ఏర్పడుతుంది. ఈ గ్రహణం భారత్ లో కనిపించనందున సూతకాలం వుండబోదని ఆగమన పండితులు చెబుతున్నారు.

## 14 నెలల్లో సంస్కరణలతో నాణ్యమైన సేవలు :శ్యామలరావు



**తిరుమల, సెప్టెంబర్11:** ధార్మికసంస్థ టిటిడిలో పనిచేసే అవకాశం భాగ్యం కలిగిందని, 14నెలల కాలంలో సంస్కరణలతో అనేకవిషయాల పైమెరుగైన సేవలందించేదిశగా చర్యలు తీసుకున్నామని అయిన టిటిడిఇఒజె. శ్యామలరావుఅన్నారు. తనకు విధి నిర్వహణలో అన్ని విధాలా సహకరించిన అధికారులు, ఉద్యోగులకు ఆయనకృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో లడ్డు ప్రసాదాల నాణ్యతలో, అన్నప్రసాదాల రుచినాణ్యతలో సంస్కరణలుతీసుకువచ్చామని ఉద్వేగభరితంతో తెలిపారు. లడ్డూల నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు వచ్చే 25 ఏళ్ళ పాటు స్వామివారి అన్నప్రసాదం, లడ్డూలనాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. చేపట్టిన సంస్కరణలతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తుండటం ఒకఅనుభూతిగా మిగిలి పోతుందన్నారు. బదిలీ అయిన శ్యామలరావు బుధవారం ఉదయం కుటుంబంతో కలసి ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీఇ ఒలోకనాథం శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

## శాస్త్రవిజ్ఞానంతో వికసిత్ భారత్



**గుంటూరు, సెప్టెంబర్11:** శాస్త్రవిజ్ఞానం ప్రజల, పురోభివృద్ధికి తోడ్పడేందు కుడా. యలవర్తి నాయుడమ్మ తపించారనీ, ఆదిశగా జీవితకాలం పనిచేసి ఎన్నో విజయాలను సాధించారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ కొనియాడారు. బుధవారం తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం లో డాక్టర్‌యలవర్తి నాయుడమ్మసైన్స్ అండ్‌టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారకఅవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు యడ్లపాటి రఘునాధబాబు, జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్యకార్యదర్శి డాక్టర్‌స్వర్ణవి. కాంత్‌పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సభలో డాక్టర్‌యలవర్తి నాయుడమ్మ చిత్రపటానికి తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పూలమాలలువేసి ఘనంగాని వాళులర్పించారు. డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక అవార్డును తెలంగాణ రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ కేంద్రఆర్థిక మంత్రిత్వ శాఖఆర్థిక సేవలవిభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాలకు ప్రదానం చేశారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానాన్ని గ్రామీణులకు చేరువచేసిన ప్రజల శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ అవార్డును ఆర్థికరంగంలో పీపుల్స్ అడ్మినిస్ట్రేటర్ గా గుర్తింపును పొందిన మద్దిరాల నాగరాజుకు బహూకరిం చటంసముచితమన్నారు. వికసిత్‌భారత్కు వెన్నెముక అయినఆర్థికరంగంలో నాగరాజు, పరిపాలనను ప్రజల వద్దకుతీసుకెళ్లారని చెప్పారు. నాగరాజుతో బడ్జెట్ రూపకల్పనలో అనుభవాన్ని త్రిపుర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి /ఫైనాన్స్ మంత్రిగా ఉన్నపుడు ఆ రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శిగా ఉన్ననాగరాజుతో బడ్జెట్‌రూపకల్పనలో అనుభవాన్ని ఈ సందర్భంగా గవర్నర్, గుర్తుచేసుకున్నారు. అవార్డు గ్రహీత కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల మాట్లాడుతూ భారతదేశం ఆధునికతను సంతరించుకుంటున్న రోజుల్లో డాక్టర్ నాయుడమ్మ తనపరిశోధనలు, ఆవిష్కరణల ప్రయోజనాలను పరిశ్రమలకే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా చేశారని >>2

## జగన్ ప్రెస్‌మీట్‌పై స్పందించిన మంత్రి నారా లోకేశ్



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా కూటమి ప్రభుత్వంపై చేసిన విమర్శలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. ఆయన వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ కౌంటర్ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా లోకేష్, జగన్ ఆరోపణలు పూర్తిగా వాస్తవం లేని వాటిగా వ్యాఖ్యానించారు. జగన్ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానాన్ని కూడా సరిగా అర్థం చేసుకోలేదని లోకేష్ విమర్శించారు. ఆయన మాటల్లోనే గందరగోళం ఉందని, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం అంటే ఏమిటో తెలుసుకోవాలంటే కనీసం తన సలహాదారులను అడగాలని సూచించారు. వైద్య రంగంలో పెట్టుబడులు రాబట్టేందుకు, కాలేజీలను అభివృద్ధి చేయడానికి పీపీపీ మోడల్‌నే మేము అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నీ కట్టేశామని చెప్పడం విడ్డూరం లోకేష్ మాట్లాడుతూ-వైద్య కళాశాలల అభివృద్ధి కోసం తాము ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. వైద్య కళాశాలలకు వైసీపీ ప్రభుత్వం పునాదులైనా వేయలేదని, అన్నీ కట్టేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం ఒక్కటైనా నిజం మాట్లాడాలని సూచించారు. కొంతమందికి అవగాహన లేకపోతే, పీపీపీ గురించి పక్కనున్న సలహాదారులను అడిగి తెలుసుకోవాలని లోకేష్ అన్నారు. అంతలా మాట్లాడే వైసీపీ నాయకులు ఐదేళ్ల పాలనలో వైద్య కళాశాలలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. మా ప్రభుత్వ లక్ష్యం అన్నింటినీ పూర్తి చేయడం >>2

## చార్లీ హత్యతో అమెరికాలో తీవ్ర కలకలం

>>అంటూ తీవ్రస్థాయిలో తనదైనశైలిలో ఆయాసభల్లో ప్రసంగాలు ఇచ్చారు.కాల్పులో కిర్క్ మరణించడంతో ఈ ఉదంతంపై భారతయులపై విద్వేషాన్ని ప్రదర్శించే అవకాశం ఉన్నందున అధికారులు శాంతిభద్రలకు విఘాతం కలగకుండా కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు.

## జగన్ ప్రెస్‌మీట్‌పై స్పందించిన మంత్రి నారా లోకేశ్

>>మా ప్రభుత్వ లక్ష్యం అన్నింటినీ పూర్తి చేయడం, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం" అని ఆయన అన్నారు.పులివెందుల ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి బెంగళూరు నుంచి మాట్లాడారా,విజయవాడ నుంచి అని లోకేష్ మీడియా ప్రతినిధులను ప్రశ్నించగా,వారు విజయవాడ నుంచి అని సమాధానమిచ్చారు.ఓహో,బెంగళూరు నుంచి మాట్లాడారనుకున్నా అంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు.

## శాస్త్రవిజ్ఞానంతో వికసిత్ భారత్

>>చెప్పారు.సైన్స్ ను గ్రామాలు,రైతులు, సామాన్యుల వద్దకు తీసుకెళ్లటం ఆయన విశిష్టతగా అన్నారు. ఇటీవలి కాలంలో మన గ్రామీణ భారతదేశం గొప్ప ప్రతిభను చాటిందన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు రూ.23 లక్షల కోట్లకు పైగా,7 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డులతో రూ.10లక్షల కోట్ల రుణం అందినట్టు తెలిపారు.డిజిటల్ నిర్మాణం కేవలం జాతీయ విజయం 84 లక్షలకు పైగా ఎసెచ్ గ్రూపులకు రూ.3 లక్షల కోట్ల రుణాలు అందటం గ్రామీణ పారిశ్రామికతకు నిదర్శనంగా చెప్పారు. దేశంలోని ఎంఎస్‌ఎంఈలు 11 కోట్లమందికి పైగా ఉపాధిని కల్పిస్తూ వికసిత్ భారత్కు ఇంజిన్లుగా ఉన్నాయన్నారు. అలాగే డిజిటల్ మౌలిక వసతులు వికసిత్ భారత్కు పునాదిగా నాగరాజు చెప్పారు.యూపీఐ ప్రతి నెలా బిలియన్లకొద్దీ లావాదేవీలను చేస్తోందని గుర్తుచేశారు. ఈ డిజిటల్ నిర్మాణం కేవలం జాతీయ విజయం మాత్రమే కాదనీ, ప్రపంచానికి ఒక నమూనాగా వివరించారు. వీటన్నిటికీ భారతీయ వాణిజ్యబ్యాంకులు విక్సూచిగా ఉన్నాయని చెప్పారు. జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి డాక్టర్ స్వర్ణ వి.కాంత్ మాట్లాడుతూ డాక్టర్ నాయుడమ్మను నేషన్ బిల్డర్గా అభివర్ణించారు.నాయుడమ్మ చూపిన బాటలో అధిగమనిస్తామని దేశంలోని 37 జాతీయ పరిశోధనశాలలకు అధిపతిగా చేసిన నాయుడమ్మ తమందరికీ ఎంతో స్ఫూర్తిగా చెప్పారు. విదేశాలు టారిఫ్లు పెంచిన నేపథ్యంలో ఎగుమతులు ప్రధానమైన తోలు పరిశ్రమలో 2030 నాటికి 50 బిలియన్ డాలర్ల వృద్ధి నిజంగా మాకు సవాలుగా చెబుతూ నాయుడమ్మ చూపిన బాటలో అధిగమనిస్తామని ధీమావ్యక్తంచేశారు.సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం సెక్రటరీ నాగరాజు మద్దిరాల బయోగ్రఫీ పై రూపొందించిన వీడియో లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.

## బంగారం ధరలు ఇవాళ్టి పరిస్థితి సెప్టెంబర్ 11, గురువారం

>> కంటే ఈరోజు ధరలు కొద్దిగా తగ్గినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో గత రెండు వారాలుగా రోజుకు సుమారు వెయ్యి రూపాయల చొప్పున పెరుగుతూ వస్తున్నాయి. బంగారం ధర పెరగడానికి ముఖ్య కారణం డాలర్ విలువ పడిపోవడం, అలాగే స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న అనిశ్చితి అని విశ్లేషకులు చెబుతున్నారు.స్టాక్ మార్కెట్‌లో నష్టాలు వచ్చినప్పుడు పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లడం సహజం.ఎందుకంటే బంగారం ఎప్పటినుంచో సురక్షితమైన పెట్టుబడి సాధనంగా భావించబడుతోంది.బంగారం ధరల పెరుగుదలలో మరో ముఖ్య కారణం చైనా సెంట్రల్ బ్యాంక్ విపరీతంగా బంగారం నిల్వలను కొనుగోలు చేయడం.ఈ నేపథ్యంలో ధరలు మరింత ఎగబాకే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు.అయితే ఈ పెరుగుదల బంగారంలో పెట్టుబడి పెట్టే వారికి లాభదాయకంగా ఉన్నప్పటికీ,బంగారు ఆభరణాలు కొనేవారికి మాత్రం పెరుగుతున్న ధరలు భారంగా మారాయి.నగల దుకాణాల యజమానుల ప్రకారం,ఆభరణాల కొనుగోళ్లు గణనీయంగా తగ్గిపోయాయి.ఇక వెండి విషయానికి వస్తే,బంగారంతో పాటు వెండి ధర కూడా చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుంది.ప్రస్తుతం ఒక కిలో వెండి ధర1,28,600 పలుకుతోంది. దీనికి ప్రధాన కారణం ఇండస్ట్రీలో వెండి డిమాండ్ పెరగడమే అని నిపుణులు పేర్కొన్నారు.

## వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు

>> నీరు నిలిచిపోయింది.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లాయి.చేవెళ్ల పట్టణ కేంద్రంలో భారీ వర్షం కురవడంతో ఒక్కసారిగా వరదలా మారింది. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను వరద నీరు ముంచెత్తింది. దీంతో విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేడు కూడా వర్షం కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు.

## హైదరాబాద్ కు హైస్పీడ్ కనెక్టివిటీ రైళ్లు!

>> తెలంగాణ పరిధిలో 6-7 స్టేషన్లు ఏర్పడే అవకాశం ఉంది. ఈ మార్గం పూర్తయితే హైదరాబాద్ నుంచి చెన్నై ప్రయాణ సమయం గణనీయంగా తగ్గిపోతుంది.బెంగళూరు-హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్ హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ మార్గాన్ని నాగ్‌పూర్-హైదరాబాద్-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు కోసం మూడు రకాల అలైన్‌మెంట్‌లు సిద్ధం చేశారు. రాష్ట్ర పరిధిలో 4-5 స్టేషన్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.దీనివల్ల ఐటీ రంగం ప్రధాన కేంద్రాలైన హైదరాబాద్, బెంగళూరుల మధ్య వ్యాపారం, పరిశ్రమలు మరింత వేగవంతమవుతాయి.అమరావతి హైస్పీడ్ మార్గం హైదరాబాద్ నుంచి అమరావతికి హైస్పీడ్ రైలు మార్గాన్ని కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా ఈ మార్గాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్రం కోరగా,కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయి.ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించనుంది.రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టుహైస్పీడ్ మార్గాలతో పాటు, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్ కు పక్కనే రీజనల్ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఆర్‌ఆర్‌ఆర్ పొడవునా 45 మీటర్ల వెడల్పు భూమి అవసరమని రైల్వే అధికారులు సూచించారు. ఈ రింగ్ రైలు మార్గం పూర్తయితే హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పట్టణాలు,గ్రామాల రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయి.కొత్త రైల్వే లైన్లపై దృష్టిఈ హైస్పీడ్ ప్రాజెక్టులతో పాటు,వికారాబాద్-కృష్ణా, డోర్నకల్-గద్వాల,కల్వకుర్తి-మాచర్ల వంటి కొత్త రైల్వే లైన్లపై కూడా ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. ఇవి రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించి, ప్రాంతీయ అనుసంధానాన్ని పెంచుతాయి.

## బాసర ట్రిబుల్ ఐటికి కొత్త రూపు




**నిర్మల్,సెప్టెంబర్11:**నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీని మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ మంత్రి,జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం బాసర పర్యటనలో భాగంగా ఆయన ఎంపీ నాగేష్‌తో కలిసి క్యాంపస్‌ను సందర్శించి సుమారు రూ.1.7 కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు.విద్యార్థులకు భరోసా విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో మంత్రి మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరమని, జీవితంలో ఒడిదొడుకులు సహజమని,విఫలమైతే మళ్లీ లేచి నిలబడాలని వారికి ప్రేరణ కలిగించారు. మొబైల్ ఫోన్లలో సమయం వృథా చేయకుండా పండగలు, ఆటపాటల్లో పాల్గొనాలని కోరారు.బాసర ట్రిపుల్ ఐటీ సాంస్కృతిక అభివృద్ధికి ప్రభుత్వం తరపున రూ.1 కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, కొత్త యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.బాసర ఆలయ అభివృద్ధి, కొత్త ఆసుపత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు బాసర అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.190 కోట్ల వ్యయంతో బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో చర్చించి బాసరను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, రూ.5.75 కోట్ల వ్యయంతో 30 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఇది బాసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని పేర్కొన్నారు.పంట నష్టపోయిన రైతులకు భరోసాభారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంట చేనులను మంత్రి పరిశీలించారు.రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు తప్పకుండా నష్టపరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# నేపాల్ మంత్రులపై భౌతిక దాడులు

**హైదరాబాద్,సెప్టెంబర్10:**నేపాల్ దేశం అట్టుడికిపోతున్నది. ప్రజాజీవనం స్తంభించిపోయింది.ఏకంగా ఐదురోజుల నుంచి కొనసాగుతున్న ఆందోళనలు కాస్తా హింసాత్మకంగా,మారుతున్నాయి.దీంతో పాలకులు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు ముప్పుతిప్పలు పడుతున్నారు. హెలికాప్టర్లపై వేలాడుతూ ఇతర ప్రాంతాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నారు. నేపాల్ లో సోషల్ మీడియాపై నిషేధం,అవినీతి,రాజకీయ వారసత్వం లాంటి వాటికి వ్యతిరేకంగా జెన్ జెడ్ యువత ప్రారంభించిన ఆందోళనలు హింసాత్మక ఘటనలకు దారితీశాయి. ప్రధాని కేపీ శర్మ ఓలీతో సహా పలువురు మంత్రులు ఇళ్లను ఆందోళనకారులు తగలబెట్టేశారు.అలాగే పార్లమెంటు, సుప్రీంకోర్టు భవనాలకు సైతం నిప్పు పెట్టారు.ఈ గొడవల్లో ఇప్పటికి 30మంది దాకా చనిపోయారు. మరో 300 మందికిపైగా గాయపడ్డారు.భయంతో విలవిలలాడుతున్న ప్రజాప్రతినిధులు ఈ క్రమంలో నేపాల్ మంత్రులు ప్రాణాలు అరచేతిల్లో పెట్టుకుని దేశం విడిచి పారిపోయారు. నేపాల్ మాజీ ప్రధాని భార్య సజీవంగా తగులబెట్టడంతో.. తమకు,ఎక్కడ ఆ పరిస్థితి దాపురిస్తుందో అనే భయంతో వణికిపోతున్నారు. ఎలాగైనా ఈ దేశం నుంచి బయటపడాలనే కోరికతో ఇతర ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు.అంతేకాదు అందుకు వారు సాహసచర్యలకు పూనుకుంటున్నారు. నేపాల్ యువత పాలకులను తరిమికొట్టగా వారి నుంచి తప్పించుకోవడానికి మంత్రులు, వారికుటుంబ సభ్యులు సైన్యం హెలికాప్టర్ తాడుకు వేలాడుతూ కనిపించారు.అక్కడి నుంచి బయటపడితే అదే చాలు అనుకుంటున్నారు. పూర్తిగా హెలికాప్టర్ ఎక్కేపరిస్థితి పరిస్థితి.దాన్ని ల్యాండ్ చేసే పరిస్థితి లేకపోవడంతో గాల్లో వేలాడుతూ తప్పించుకున్నారు. ప్రధానమంత్రి కేపీ శర్మ రాజీనామా చేసి దుబాయ్ కు పారి పోయారు. కల్లోల పరిస్థితులను చక్కదిద్దడానికి సైన్యం రంగంలోకి దిగింది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సైన్యం ఆదేశించింది. కమ్యూనికేషన్, ఐటీ మంత్రి పృథ్వి సుబ్బ గురింగ్ నివాసం దహనం చేశారు. డిప్యూటీ పీఎం ఆర్థిక మంత్రి బిష్ణుపౌడెల్ ఇంటిపై రాళ్లు రువ్వారు.నేపాల్ రిజర్వ్ బ్యాంకు



గవర్నర్గవర్నర్బిస్వోపౌడెల్, మాజీ హోంమంత్రి రమేష్లేఖక్ నివాలు కూడా దాడికి గురయ్యాయి.ఆర్థికమంత్రిపై రోడ్డుపైనే దాడి నేపాల్ ఆర్థికమంత్రి పరిస్థితి అయితే మరీ దారుణంగా మారింది. ఆయనను నడిరోడ్డు మీదనే నిరసకారులు వెంబడించారు.ఎదురుగా వచ్చిన ఓ యువకుడుఆయనపైఎగిరి పిడిగుద్దులు గుద్దారు.అనంతరం ఆయనను నదిలోకి తోసేశారు.విదేశాంగ మంత్రి అర్జురాణా దేవ్బా,ఆమె భర్త,మాజీ ప్రధాని,నేపాలి కాంగ్రెస్ చీఫ్ షేర్ బహదూర్ దేవ్ లను ఇంట్లోనే దాడి చేసిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.ఈ పరిస్థితులతో నేపాల్లో మరింత ఉద్రిక్తంగా మారడంతో సైన్యం కొంతమంది మంత్రులనూ,వారి కుటుంబ సభ్యులను హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా శాంతిభద్రతలు లేవు.అక్కడ నివసిస్తున్న భారతీయులు అయితే బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.తమకు ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయస్థితిలో ఉన్నారు.భారతప్రభుత్వం కూడా అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ,భారతయులను ఆదుకునేందుకు హెల్ప్లైన్‌ను ఏర్పాటు చేయడమేకాక వారి భద్రతపై చర్యలు తీసుకుంటున్నది.

## తురకపాలెం మరణాల కేసులో ఆర్ఎంపీ వైదుడి పై అనుమానాలు?




**గుంటూరు,సెప్టెంబర్11:** గుంటూరు జిల్లా తురకపాలెంలో ఇటీవల జరిగిన వరుస మరణాల ఘటనలు స్థానిక ప్రజలను గందరగోళంలోకి తీశాయి. గ్రామంలోని అనేక మంది జ్వరంతో బాధపడుతూ మొదట స్థానిక ఆర్ఎంపీ వైద్యుడిని సంప్రదించారు. అయితే, తాజా దర్యాప్తులో ఈ ఘటనల వెనుక ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యం ప్రధాన కారణం అని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు.కలుషితమైన సెలైన్ వాడకం వల్లే ఇన్ఫెక్షన్లు ప్రాణాంతకంగా మారి ఉంటాయని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.వారికి కలుషితమైన సెలైన్లతో పాటు, మోతాదుకు మించి శక్తివంతమైన యాంటీబయాటిక్స్ వాడినట్లు అధికారులు గుర్తించారు. ఆర్ఎంపీ దగ్గర చికిత్స తీసుకున్న తర్వాతే బాధితుల ఆరోగ్యం మరింత విషమించిందని,ఆ తర్వాతే వారిని ఆస్పత్రులకు తరలించారని కుటుంబ సభ్యులు దర్యాప్తు బృందాలకు వివరించారు.ఈ సమాచారంతో రంగంలోకి దిగిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయలక్ష్మి, బుధవారం ఆర్ఎంపీ క్లినిక్ పై ఆకస్మిక తనిఖీలు చేశారు.తనిఖీల్లో పలు శక్తివంతమైన యాంటీబయాటిక్ మందులను స్వాధీనం చేసుకుని, క్లినిక్‌ను సీజ్ చేశారు.రంగంలోకి దిగిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనంతరం ఆర్ఎంపీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఆమె తెలిపారు. పరిధి మీరి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.తురకపాలెం మరణాల వెనుక మెలియోయిడోసిస్ అనే అరుదైన ఇన్ఫెక్షన్ ఉండొచ్చని వైద్య నిపుణులు భావిస్తున్నారు.గతంలో 2023 మే నెలలో చెన్నైలోని ఓ దంత వైద్యుడి క్లినిక్‌లో ఇలాంటి ఘటనే జరిగిందని,కలుషిత ద్రావణాల వల్ల ఎనిమిది మంది న్యూరో మెలియోయిడోసిస్ అనే బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో మరణించారని వెల్లూరు సీఎంసీ నిపుణులు నిర్ధారించిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తురకపాలెంలోనూ కలుషిత సెలైన్ వాడకంపై అనుమానాలుబలపడుతున్నాయి.ప్రస్తుతం గ్రామంలో వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి.జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) బృందం మంగళవారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించింది. ఈ బృందంలో డాక్టర్ హేమలతతో పాటు రాష్ట్ర ఆరోగ్యశాఖ జేడీ డాక్టర్ మల్లీశ్వరి, ఇతర అధికారులు ఉన్నారు.గుంటూరు జీజీహెచ్‌తో పాటు,తొలుత ఈ ఇన్ఫెక్షన్‌ను గుర్తించిన ప్రైవేటు వైద్యుడు కల్యాణ్ చక్రవర్తిని కలిసి బృందం వివరాలు సేకరించింది.

## అవయవమార్పిడికి చర్యలు తీసుకోవాలి: మంత్రి దామోదర



**హైదరాబాద్,సెప్టెంబర్11:**ప్రభుత్వ ఆసుపత్రులలో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతాధికారులను ఆదేశించారు. జీవన్ దాన్ సంస్థ పనితీరు, ప్రభుత్వ ఆసుపత్రులలో అవయవ మార్పిడి చికిత్సలను విస్తరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో మంత్రి అధికారులతో సమావేశం నిర్వహించారు.అవయవ మార్పిడి కేంద్రాలఏర్పాటు మంత్రి మాట్లాడుతూ, నిమ్స్,గాంధీ,ఉస్మానియాతో పాటు ఆదిలాబాద్‌రిమ్స్,వరంగల్ ఎంజీఎంలో కూడా అవయవ మార్పిడి సర్జరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అన్ని ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ప్రతి అవయవానికి ఒక ప్రత్యేక బృందాన్ని (డెడికేటెడ్ టీమ్) ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ సర్జరీలను ప్రోత్సహించే విధంగా ఈ బృందాలు పనిచేయాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగుకు సూచించారు.కొత్త నిబంధనలపై చర్చ కేంద్ర చట్టాన్ని అనుసరించి కొత్త నిబంధనల రూపకల్పనపై సమావేశంలో చర్చించారు.ఈ కొత్త చట్టం ప్రకారం, సొంత కుటుంబ సభ్యులతో పాటు గ్రాండ్ పేరెంట్స్ కూడా అవయవాలను దానం చేయడానికి, స్వీకరించడానికి అర్హులని అధికారులు తెలిపారు.ఇద్దరు రోగుల కుటుంబ సభ్యులు ఒకరికొకరు అవయవాలు మార్చుకునే (స్వాపింగ్) వెసులుబాటు కూడా ఈ చట్టంలో ఉంటుంది.అవయవ దాన మార్పిడిలో ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న నిబంధనలను పరిశీలించి, బాధితులకు సహాయపడే విధంగా నియమాలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల రవాణా కట్టడికి కఠిన చర్యలు

**విజయవాడ,సెప్టెంబర్11:**విజయవాడ నగర కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల రవాణా కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయదారులు పట్టుబడితే కనీసం ఏడాదిపాటు జైలుకు పరిమితమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి,డ్రగ్స్ రవాణా చేస్తూ ఎక్కువ సార్లు పట్టుబడిన వారిని గుర్తించి పిట్ ఎన్డీపీఎస్ (ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లిసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టెన్సెస్ యాక్ట్, 1988) ప్రయోగిస్తున్నారు. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసినా కొన్నాళ్లకే బయటకు వచ్చి మళ్లీ బరితెగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిట్ ఎన్డీపీఎస్ అ తెచ్చారు. మంగళవారం నలుగురు గంజాయి విక్రేతలను డిటెయిన్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను అదుపులోకి తీసుకుని ఏడాదిపాటు జైలులో ఉంచుతున్నారు ఇప్పటికీ 11 మందిని ఈ చట్టం కింద నిర్బంధించారు. ఏడాదిపాటు జైలులోనే: గంజాయి సాగు, మాదకద్రవ్యాల తయారీ, నిల్వ, క్రయవిక్రయాలు, రవాణాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనే వారి కట్టడికి ఈ చట్టాన్ని ప్రయోగిస్తున్నారు. వీటిలో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి విచారణ, శిక్షలతో సంబంధం లేకుండా ముందే నిర్బంధిస్తే వారిని కట్టడి చేయొచ్చనేది భావన అయితే ఉంది. ఈ మేరకు చట్టాన్ని ప్రయోగిస్తూ నిందితులను అదుపులోకి తీసుకుని ఏడాదిపాటు జైలులో ఉంచుతున్నారు. తాజాగా ఇప్పటికే దీని కింద నిర్బంధించిన ఐదుగురితో పాటు మరికొందరిని గుర్తించారు. వారందరి జాబితా సిద్ధం చేస్తున్నారు.గంజాయి తీసుకెళ్లూ దొరకగా, కేసులు నమోదయ్యాయి త్వరలోనే ప్రభుత్వానికి ప్రతిపాదించి, పిట్ ఎన్డీపీఎస్ చట్టాన్ని అమలు చేయనున్నారు. మరో రెడ్డిగూడెం మండలం ముచ్చినపల్లి చెందిన వ్యక్తి జీవన్ (22)పై గంజాయి కేసులు ఉన్నాయి. మాచవరం, విస్సన్నపేట ఠాణాల పరిధిలో,ఖమ్మం జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి తీసుకెళ్లూదొరకగా,కేసులునమోదయ్యాయి.ఇవన్నీ విచారణలోనే ఉన్నాయి. ఇవేకాక పోక్సో, చోరీ కేసులు అదనంగా నమోదయ్యాయి. కాకినాడ జిల్లా ఏలేశ్వరం వాసి కట్టా శ్రీనుపై రెండు ఎన్డీపీఎస్ కేసులు నమోదు అయ్యాయి.2016లో రాజమహేంద్రవరంలో 3 కిలోల గంజాయి తరలిస్తూ దొరికాడు. 2017లో రంగారెడ్డి జిల్లాలో 70 కిలోలు తీసుకెళ్తూ దొరికాడు. హయత్నగర్ ఠాణాలో కేసు నమోదవగా దీని నుంచి విముక్తుడయ్యాడు. కోనసీమ జిల్లా రామచంద్రాపురం, సింగనగర్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. ఇవేకాక సింగ్నగర్ స్టేషన్లో ద్విచక్ర వాహనాల చోరీ కేసులు మూడుఉన్నాయి.జక్కంపూడి వైఎస్సార్ కాలనీవాసి పెంటుపోని దుర్గాప్రసాద్పై అనకాపల్లి జిల్లా నర్సీపట్నం స్టేషన్లో ఒకటి, విజయవాడ రెండో పట్టణ స్టేషన్లో రెండు గంజాయి కేసులు నమోదయ్యాయి.

## ఎల్లంపల్లిని ప్రారంభించకుండా నిరక్ష్యం చేసిన కెసిఆర్:మేడిపల్లి సత్యం

**హైదరాబాద్,సెప్టెంబర్10:** ఎల్లంపల్లి ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించకుండా కెసిఆర్ నిరక్ష్యం చేశారని కాళేశ్వరం ప్రారంభత్సో వానికి మాత్రం ఇద్దరు ముఖ్యమంత్రులను తీసుకొచ్చారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సిఎల్పి మీడియా సెంటర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టును మేమే నిర్మించామన్నట్లుగా హరీష్ రావు తెగ ఊదరగొడుతున్నాడని ఎల్లంపల్లికి బిఆర్ఎస్కు ఏం సంబంధం? ఎల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అని అన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లికి శంకుస్థాపన 2004 జూలై28 అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లికి శంకుస్థాపన చేశారని, నిర్మాణం పూర్తి చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని చరిత్రను వివరించారు.ఎల్లంపల్లిని ప్రారంభిస్తే కాంగ్రెస్ కు పేరు వస్తుందన్న భయంతో ఇప్పటి వరకు అధికారికంగా ప్రారంభోత్సం లేకుండా చేశారని ఆవేదన చెం దారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎల్లంపల్లితో ఏలాం టి సంబంధం లేదని ఆయన తెలిపారు. ప్రాణహిత చేవేళ్ల ను రద్దు చేసి కెసిఆర్ కాళేశ్వరం తీసుకువచ్చాడని అన్నారు.లక్షన్నర కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే బ్యారేజీలు పనికి రాకుండా పోయాయని ఆవేదన చెందారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో నిర్మించిన రిజర్వాయర్లు, కాలువలను కూడా ఉపయోగించుకోవద్దని హరీష్ రావు అంటున్నాడని ఆరోపించారు. మల్లన్న సాగర్ 50 టిఎంసిల సామర్థంతో నిర్మించడం వల్లే గోదావరి జలాలు ఫేజ్ 2 ను మల్లన్న సాగర్ నుంచి తీసు కుంటున్నామని ఆయన అన్నారు. కాళేశ్వరం నిర్మించింది తమరే,కూల్చింది కూడా తమరే ఈ విషయం తెలంగాణ ప్రజలకు తెలుసు నువ్వు కాళేశ్వరరావు కాదు నువ్వు కరప్షన్ రావు, కలెక్షన్ రావు అని కవితనే సర్టిఫికెట్ ఇచ్చిందని ఆయన అన్నారు.అయినా సిగ్గులేకుండా మీడియా ముం దుకు వచ్చి మాట్లాడుతున్నావు.కరప్షన్ రావు ముందు కవితారావు అడిగిన ప్రశ్నలకు ప్రెస్ మీట్ ప్రెస్మీట్ పెట్టి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కవిత చెప్పింది అబద్ధమైతే ఆమె పైన పరువు నష్టందావా వేయ్యాలని సూచించారు. హరీష్ రావు కాళేశ్వరం కహానీలను సిబిఐ త్వరలోనే తేల్చుతుందని, దోచుకుతినే బుద్ధి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి లేదని ఆయన అన్నారు.



## ఎక్స్ ప్రెస్ రైళ్లకు మహబూబ్ నగర్ లో స్టాప్

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్11:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని,రైల్వే శాఖ జిల్లాలోని కొన్ని కీలక రైల్వే స్టేషన్లలో మరిన్ని రైళ్లకు స్టాప్‌లుఏర్పాటు చేసింది.ముఖ్యంగా మహబూబ్ నగర్,జడ్చర్ల,కృష్ణా రైల్వేస్టేషన్లలో పలు సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలవడానికి అధికారులు అంగీకరించారు. ఇటీవల జరిగిన జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయంతీసుకున్నారు.మహబూబ్‌నగర్,జడ్చర్ల, కృష్ణాలో కొత్తస్టాప్‌లు బెంగళూరులోని యశ్వంత్ పూర్ నుంచి జబల్‌పూర్ వెళ్లే మరియు తిరిగి జబల్‌పూర్ నుంచి బెంగళూరుకు వచ్చే వారాంతపు రైళ్లు ఇకపై మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఆగనున్నాయి. ఈ స్టాప్ బెంగళూరు, మధ్యప్రదేశ్‌లకు వెళ్లే ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే, మైసూరు నుంచి జైపూర్ వరకు,తిరిగి జైపూర్ నుంచి మైసూరు వరకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లు జడ్చర్ల రైల్వే స్టేషన్‌లో ఆగుతాయి.మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణారైల్వే స్టేషన్‌కూడా ఇప్పుడురోజువారీ,వారాంతపు రైళ్లకుఒకముఖ్యమైన స్టాప్‌గామారనుంది. ముంబై నుంచి చెన్నై వరకు,కోయంబత్తూరు నుంచి లోకమాన్య తిలక్ వరకు నడిచే రైళ్లు కృష్ణా స్టేషన్‌లో నిలిచిపోతాయి.దీంతో పాటు చెన్నై నుంచి ముంబైకి నడిచే వారాంతపు రైలు కూడా ఇక్కడ ఆగుతుంది.

## ప్రియుడితో కలిసి భర్తపై హత్యాయత్నం..భార్య అరెస్టు

విజయపురజిల్లాలో ఒక్కసారిగా తీవ్రఉత్కంఠను రేపిన హత్యాయత్నం ఘటన వెలుగులోకి వచ్చింది.భర్తకు అడ్డుగా ఉన్నాడనే భావనతో సునంద అనే మహిళ తన ప్రియుడితో కలిసి భర్తనుహత్య చేయాలని కుట్ర పన్నింది. అయితే వారిప్రణాళికలో అనూహ్యంగా చోటు చేసుకున్న ఒకచిన్న పిల్లాడిస్పందన,ఒప్రాణాన్ని రక్షించింది. వివాహేతర సంబంధమే కుట్రకు కారణం విజయపురజిల్లా ఇండి తాలూకాలోని గ్రామానికి చెందిన బీరప్పఅనే రైతు,పదేళ్ల క్రితంసునందను వివాహం చేసుకున్నాడు .అయితే,ఇటీవల సునందకు అదే గ్రామానికి చెందిన సిద్ధప్పతో వివాహేతర సంబంధం ఏర్పడింది.ఈసంబంధం మరింత లోతుగా మారడంతో, భర్త అడ్డుగా ఉన్నాడనే భావన ఆమెలో బలంగా దిద్దుకుంది. రాత్రివేళ హత్యాయత్నం-కుమారుడి ధైర్యమే జీవితం కాపాడింది గత సోమవారం అర్థరాత్రి, బీరప్ప పొలం పనులు ముగించుకుని ఇంటికి వచ్చి నిద్రలో ఉన్న సమయంలో,సునంద తన ప్రియుడు సిద్ధప్పను ఇంట్లోకిరహస్యంగా తీసుకు వచ్చింది.ఆమెచంపేయ్.ఇకమనిద్దరికిప్రశాంతం" అంటూ సిద్ధప్పను రెచ్చగొట్టినట్లు సమాచారం. సిద్ధప్ప,బీరప్పపై దాడికిదిగాడు. గొంతు నులిమే ప్రయత్నం చేసినప్పటికీ, బీరప్ప ప్రతిఘటించాడు.ఈనేపథ్యంలో ఇద్దరిమధ్య జరిగినతోపులాటలో కూలర్ కింద పడిపోవడం వల్ల,పక్క గదిలో నిద్రిస్తున్న ఎనిమిదేళ్ల కుమారుడు కేకలువేశాడు.



# డ్రై నట్స్ చిక్కీ



కావలసినవి:జీడిపప్పు-ముప్పావుకప్పు, బాదం-ముప్పావుకప్పు, పిస్తా-ముప్పావుకప్పు, పప్పులు-రెండుచెంచాలు, గుమ్మడి గింజలు-రెండుచెంచాలు, నెయ్యి-చెంచా, బెల్లం-కప్పు, నీళ్ల-పావుకప్పు, యాలకుల పొడి-చిటికెడు

తయారీవిధానం:పాన్‌లోబాదం, పిస్తా, జీడిపప్పులం, గుమ్మడి గింజలు వేసి పది నిమిషాలు దోరగా కరకరలాడేలా వేయించిపక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బెల్లం, పావుకప్పు నీళ్ల పోసి అది కరిగే వరకు బాగా కలపాలి. తరువాత పాన్లో నెయ్యి వేసివేడి చేసుకుని అందులోబెల్లం కలిపి ఐదారు నిమిషాల్లో పాకం సిద్ధం అవుతుంది. ఈ పాకాన్ని నీళ్ల గ్లాసులో వేసినప్పుడు కరిగిపోకుండా గట్టిగా ఉంటే అదినొల్‌పాకం అనిఅర్థం. ఇప్పుడు అందులో వేయించిన డ్రై నట్స్ కొద్దిగా యాలకుల పొడి వేసి త్వరగా కలపాలి. వెంటనే నెయ్యి రాసిన పళ్లంలో ఈమిశ్రమాన్ని వేసి, పైభాగంలో కూడా నెయ్యి రాసిన బటర్‌పేపరు ఉంచి చపాతీ కర్రతో ఒత్తాలి. ఇలా చేస్తే చిక్కీలు సమానంగా వస్తాయి.

# మీసేవలో నిమిషంలోనే కుల ధ్రువీకరణ




**హైదరాబాద్, సెప్టెంబర్11:**కుల ధ్రువపత్రాల జారీకి కొత్త సులభతర విధానం-తెలంగాణలో పెద్ద మార్పు తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కుల ధ్రువపత్రం పొందడానికి గంటలతరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఆ సమస్యలకు పూర్తిగా తెరపడనుంది. రాష్ట్ర ప్రభుత్వం మీసేవ కేంద్రాల ద్వారాకేవలం కొన్నినిమిషాల్లోనే కుల ధ్రువపత్రాలను జారీ చేసే విధానాన్ని ప్రారంభించింది. ఈ ఆధునికవిధానం ప్రజలకుపరిపాలనను మరింత చేరువ చేస్తుందని అధికారులు భావిస్తున్నారు. గత రెండువారాలుగా ఈవిధానంరాష్ట్రవ్యాప్తంగా అమలులోఉంది. ఈ తక్కువ కాలంలోనే 17,500మందికి పైగా లబ్ధిదారులు తమకుల ధ్రువపత్రాలను తక్షణమే పొందినట్లు ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. ఈవిధానం ద్వారా ప్రతి సంవత్సరం సుమారు 20 లక్షల మందికి పైగా ప్రజలకు లాభంచే కూరుతుందని అంచనా వేయబడుతోంది. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇది ఒక పెద్ద ఊరటగా మారనుంది. ఒకవేళ పాత నంబర్ గుర్తులేకపోయినా ఇకపై కొత్త సర్టిఫికెట్ కోసం అధికారులు ఆమోదం కోసం ఎక్కువ రోజులు వేచిచూడాల్సి నవసిలేదు. పాతసర్టిఫికెట్ నంబర్ ఆధారంగా వెంటనే కొత్త పత్రాన్ని పొందే అవకాశం కల్పించారు. ఒకవేళ పాత నంబర్ గుర్తులేకపోయినా, జిల్లా, మండలం, గ్రామం, అభ్యర్థి పేరు వంటి వివరాలతో శోధించి సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీని వల్ల సమయం ఆదాఅవ్వడమే కాకుండా, అనవసరమైన అధికారిక ఇబ్బందులు కూడాతొలగిపోతాయి. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రం పాతవిధానంకొనసాగనుంది. ఉదాహరణకు-పేరు, ఇంటిపేరు మార్పులు అవసరమైతే లేదా మత మార్పిడి కారణంగా వర్గంమార్పు కావాలనుకుంటే, సంబంధిత జిల్లాఅధికారులఆమోదం తప్పనిసరి అవుతుంది. ముఖ్యంగా హిందూ ఎస్సీ వర్గం నుంచి క్రైస్తవ మతంలోకి మారి బీసీసీ సర్టిఫికెట్ కోరే అభ్యర్థులు పాత ఆమోద ప్రక్రియకే లోబడతారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సరికొత్త విధానం అమలులోకి రావడంతో ప్రజలు ఇకపై గంటల తరబడి వేచి ఉండే అవసరం లేకుండా పోయింది. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసిన కొద్ది నిమిషాల్లోనే కుల ధ్రువపత్రం చేతిలోకి రావడం, రాష్ట్ర పరిపాలనలో ఒక విప్లవాత్మక మార్పుగా పరిగణించబడుతోంది. ఇది ప్రభుత్వ పారదర్శకత, వేగవంతమైన సేవల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

# శాంసంగ్ గెలాక్సీ ఎఫ్17 5జి ఫీచర్లు, ధర

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ శాంసంగ్ భారత మార్కెట్లో తన గెలాక్సీ ఎఫ్‌సిరీస్‌ను విస్తరిస్తూ కొత్త స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ 17 5జినుు విడుదల చేసింది. బడ్జెట్ సెగ్మెంట్‌ను లక్ష్యంగా పెట్టుకొని ఈ ఫోన్‌ను ఆకర్షణీయమైన ఫీచర్లతో తీసుకొచ్చింది. ముఖ్యంగా, ఆరేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందిస్తామని శాంసంగ్ హామీ ఇవ్వడం ఈ ఫోన్ ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ప్రధాన ఫీచర్లు డిస్‌ప్లే:6.7అంగుళాల+ సూపర్ అమోలెడ్, 90హెచ్ రిఫ్రెష్ రేట్, గొరిల్లా గ్లాస్ విక్టస్ రక్షణ ప్రాసెసర్: శాంసంగ్ ఎక్సినాస్ 1330కెమెరా: 50ప్రధానకెమెరా, 5అల్ట్రావైడ్, 2మ్యాక్రో-ట్రిపుల్ కెమెరా సెట్‌అప్ ఫ్రంట్ కెమెరా: 13బ్యాటరీ: 5000, 25ఫాస్ట్ ఛార్జింగ్ (బాక్స్ లోనే ఛార్జర్) సాఫ్ట్‌వేర్:15 ఆధారిత 7 ఫీచర్లు:వంటి స్మార్ట్ ఫీచర్లుధర, లభ్యత4+ 128స్టోరేజ్ -14,499

# యూఏఈపై భారత్ ఘన విజయం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్10:** ఆసియా కప్ 2025 క్రికెట్ టోర్నీని భారత జట్టు అద్భుత విజయంతో ప్రారంభించింది. టోర్నీ తొలి మ్యాచ్‌లో యూఏఈతో బుధవారం తలపడిన టీమిండియా 9 వికెట్ల తేడాతో గెలిచి, తన ఆధిపత్యాన్ని చాటింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచి అభిమానులను ఉర్రూతలూగించింది. ముందుగా టాస్ గెలిచిన యూఏఈ బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే భారత బౌలర్లు మొదటి ఓవర్ నుంచే దాడి ప్రారంభించారు. పేస్ బౌలర్లు కొత్త బంతుతోనే ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు. పవర్ ప్లే ముగిసేలోపే యూఏఈ నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత కూడా భారత్ బౌలర్లు వరుస విజయాలతో ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టారు. చివరికి యూఏఈ జట్టు కేవలం 112 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. భారత బౌలర్లలో ముఖ్యంగా జస్ప్రిత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్‌లు అద్భుతంగా రాణించారు. బుమ్రా తన స్వింగ్, వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బందులకు గురి చేశాడు. కెప్టెన్ ముహమ్మద్ వసీం ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ 13 ఓవర్లలో 57 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అలిషన్ షరఫు(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22), కెప్టెన్ ముహమ్మద్ వసీం(22 బంతుల్లో 3 ఫోర్లతో 19) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. భారత వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(4/7), పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే(3/3) అద్భుత బౌలింగ్‌తో యూఏఈ పతనాన్ని శాసించారు. జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 4.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 60 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మ(16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30), శుభ్‌మన్ గిల్(9 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 20 నాటౌట్), సూర్యకుమార్ యాదవ్(2 బంతుల్లో సిక్స్‌తో 7 నాటౌట్) మెరుపులు మెరిపించారు. యూఏఈ బౌలర్లలో జునైద్ సిద్దిఖి ఒక వికెట్ తీసాడు. అభిషేక్, గిల్ ధాటికి 93 బంతులు మిగిలి ఉండగానే భారత్ లక్ష్యాన్ని చేధించింది. 2025 2025 అదే జోరులో క్యాచ్ ఔట్ 58 పరుగుల స్వల్ప లక్ష్య చేధనలో భారత విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ భారీ సిక్స్ తో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. హైదర్ అలీ బౌలింగ్‌లో ఎదుర్కొన్న తొలి బంతినే స్టేడియం బయటకు పంపించాడు. ఆ మరుసటి బంతిని బౌండరీ తరలించాడు. ఆ తర్వాతి నాలుగు బంతులు డాట్ కావడంతో తొలి ఓవర్‌లోనే 10 పరుగులు వచ్చాయి. ముహమద్ రోహిద్ ఖాన్ వేసిన రెండో ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ ఓ బౌండరీతో పాటు సిక్సర్ బాదాడు. ధ్రువ్ పరాశర్ వేసిన మూడో ఓవర్‌లో అభిషేక్ శర్మ వరుసగా 6, 4 బాదడంతో టీమిండియా 3 ఓవర్లలోనే 38 పరుగులు చేసింది. జునైద్ సిద్దిఖీ వేసిన నాలుగో ఓవర్‌లో అభిషేక్ శర్మ ఓ భారీ సిక్స్ బాది అదే జోరులో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 48 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్ ఎదుర్కొన్న తొలి బంతినే భారీ సిక్సర్‌గా మలిచాడు. సిమర్జిత్ వేసిన ఐదో ఓవర్ మూడో బంతిని శుభ్‌మన్ గిల్ బౌండరీ బాది భారత విజయాలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# మళ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టిన హిట్‌మ్యాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్11:**టీమిండియా వన్డే కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ మరోసారి మైదానాన్ని అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. కొంతకాలం విరామం తీసుకున్న ఆయన, తాజాగా తన రాబోయే క్రికెట్ ప్రయాణానికి శుభారంభం చేశారు. బుధవారం రోహిత్ తన ప్రాక్టీస్ సెషన్‌లోని ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం అభిమానుల్లో ఉత్సాహం నింపింది. అతను షేర్ చేసిన చిత్రాల్లో మొదటిది జిమ్ వర్కౌట్ చేస్తూ ఉండగా, మరొకదాంట్లో ప్యాడ్లు కట్టుకుని బ్యాటింగ్‌కి సన్నద్ధమవుతున్న దృశ్యం కనిపించింది. ఈ రెండు ఫొటోలు క్షణాల్లోనే వైరల్ అయ్యి, అభిమానుల మనసులను దోచేశాయి. చాలామంది అభిమానులు కామెంట్స్ విసురుతూ, హిట్‌మ్యాన్ మళ్లీ బరిలోకి దిగుతున్నాడంటే అసలైన పండుగ మాకే" అని రాశారు. మరికొందరు ఆయన రాబోయే 2027 ప్రపంచకప్ కోసం శక్తివంతమైన ప్రాక్టీస్ చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. పెద్ద మ్యాచ్‌లలో ప్రెషర్‌ని తట్టుకొని జట్టుకి విజయాన్ని అందించడం రోహిత్ శర్మ గత రెండు దశాబ్దాలుగా భారత క్రికెట్‌లో అద్భుతమైన స్థానాన్ని సంపాదించుకున్నాడు. పెద్ద మ్యాచ్‌లలో ప్రెషర్‌ని తట్టుకొని జట్టుకి విజయాన్ని అందించడం ఆయన ప్రత్యేకత. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ఆటగాడిగా ఆయన పేరు గిన్నిస్‌లో నిలిచిపోయింది. అందువల్లే అభిమానులు ఆయనను మైదానంలో చూడాలని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇటీవలే టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుంచి రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇకపై ఆయన వన్డే క్రికెట్ పైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించనున్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్



కోసం రోహిత్ ఇప్పుడు సన్నద్ధమవుతున్నాడు. ఈ సిరీస్‌లో రోహిత్‌తో పాటు విరాట్ కోహ్లీ కూడా ఆడనున్నాడు. వీరిద్దరూ ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌కు మాత్రమే పరిమితమయ్యారు. ఆస్ట్రేలియా గడ్డపై హిట్‌మ్యాన్‌కు అద్భుతమైన రికార్డు వన్డే క్రికెట్‌లో రోహిత్ శర్మకు తిరుగులేని రికార్డు ఉంది. ఇప్పటివరకు 273 వన్డే మ్యాచ్‌లలో 11,168 పరుగులు సాధించాడు. ఇందులో 32 సెంచరీలు, 58 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియా గడ్డపై హిట్‌మ్యాన్‌కు అద్భుతమైన రికార్డు ఉంది. అక్కడ 30 మ్యాచ్‌లలో 5 సెంచరీలతో సహా 1,328 పరుగులు చేశాడు. ఈ నేపథ్యంలో రాబోయే సిరీస్‌లో రోహిత్ ఎలా రాణిస్తాడోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సీల్స్, జాంగూ మెరిసిన మ్యాచ్ - ఫాల్కన్స్ సీపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌లోకి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్11:** మిగిలిన మూడు జట్లు-గయానా అమెజాన్ వారియర్స్, సెయింట్ కిట్స్ అండ్ నీవిస్ పేట్రియట్స్, బార్బడోస్ రాయల్స్ ఇంకా ప్లేఆఫ్స్ అవకాశాలు దక్కించుకునే రేసులోనే ఉన్నాయి. అంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్ 103/6 (జాంగూ51, మోయిన్ 210, తాహిర్ 227) గయానా అమెజాన్ వారియర్స్ 99 (హోప్ 26, సీల్స్ 415, మిర్ 317)ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. జేడెన్ సీల్స్ నాలుగు వికెట్లు తీసిన అద్భుత బౌలింగ్, ఆమిర్ జాంగూ అజేయ అర్ధశతకం బాదడంతో, అంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్ బుధవారం గయానా అమెజాన్ వారియర్స్‌పై 6 వికెట్ల తేడాతో కీలక విజయాన్ని సాధించింది. ఈ విజయంతో ఫాల్కన్స్ తమ 10 మ్యాచ్‌లలో 11 పాయింట్లతో సీపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌లో స్థానం ఖాయం చేసుకుంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఫాల్కన్స్ తరఫున సీల్స్ తొలి ఓవర్ల నుంచే దాడి ప్రారంభించాడు. నాలుగో ఓవర్లో మోయిన్ అలీ వికెట్ తీసి, పవర్‌ప్లే చివరి ఓవర్లో బెన్ మెక్‌డెర్మట్, షిమ్రాన్ హెట్మెయర్‌లను పెవిలియన్‌కి పంపించాడు. దీంతో వారియర్స్ స్కోరు 26/3గా కుప్పకూలింది. శై హోప్ (14 బంతుల్లో 26, 3 ఫోర్లు, 1 సిక్స్) కొద్దిసేపు ప్రతిఘటించినా, 9వ ఓవర్లో ఉసామా మిర్ అతన్ని బౌల్డ్ చేసి, తరువాత రన్ అవుట్‌లో కూడా కీలక పాత్ర పోషించాడు. చివరికి వారియర్స్ 18.2 ఓవర్లలో 99 పరుగులకే ఆలౌట్ అయ్యింది. సీల్స్ 4/15, మిర్ 3/17తో మెరిశారు. 100 రన్స్ టార్గెట్ చేధనలో ఫాల్కన్స్ తొలుత తడబడ్డారు. పవర్‌ప్లేలోనే ఆండ్రీస్ గౌస్, కెవిన్ విక్హామ్, కరీమా గోర్, షకీబ్ అల్ హసన్ అవుట్ కావడంతో వారియర్స్ ఆశలు రేకెత్తాయి. అయితే ఓపెనర్ జాంగూ అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. 57 బంతుల్లో 51 పరుగులు (3 ఫోర్లు, 2 సిక్సులు) సాధించి, చివరి వరకు క్రీజ్‌లో నిలిచాడు. మోయిన్ అలీ (2/10), ఇమ్రాన్ తాహిర్ (2/27) బాగా బౌలింగ్ చేసినా, జాంగూ శాంతంగా ఆడి నాలుగు బంతులు మిగిలి ఉండగానే జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ విజయంతో ఫాల్కన్స్, ఇప్పటికే క్వాలిఫై అయిన సెయింట్ లూసియా కింగ్స్, ట్రిన్బాగో నైట్ రైడర్స్‌లతో కలిసి ప్లేఆఫ్స్‌లో చోటు దక్కించుకుంది. ఇక మిగిలిన మూడు జట్లు-అమెజాన్ వారియర్స్, సెయింట్ కిట్స్ అండ్ నీవిస్ పేట్రియట్స్ (9మ్యాచ్‌లలో 6పాయింట్లు), బార్బడోస్ రాయల్స్(7 మ్యాచ్‌లలో 3 పాయింట్లు)-ఇంకా రేసులో ఉన్నాయి. అయితే అమెజాన్ వారియర్స్ రాబోయే మ్యాచ్‌లో టాప్ జట్టు కింగ్స్‌పై గెలిస్తే, వారే నేరుగా ప్లేఆఫ్స్‌లోకి వెళ్లిపోతారు. పేట్రియట్స్, రాయల్స్ ఆశలు అప్పుడు ముగిసిపోతాయి.

# గిరిజనుల కోసం డిజిటల్ వేదిక.ఆది సంస్కృతి" బీటా వెర్షన్‌కు కేంద్రం శ్రీకారం


**విజయవాడ, సెప్టెంబర్11:** సంప్రదాయాన్ని సాంకేతికతతో అనుసంధానిస్తూ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆది సంస్కృతి బీటా వెర్షన్‌ను ప్రారంభించింది. గిరిజన కళారూపాల కోసం ఒక మార్గదర్శక డిజిటల్ అభ్యాస వేదిక ప్రవేశపెట్టింది. వారసత్వాన్ని కాపాడటం, జీవనోపాధిని సాధ్యం చేయడం, భారతదేశ గిరిజన సమాజాలను ప్రపంచంతో అనుసంధానించాలని సంకల్పించింది. ఇందు కోసం ఆది సంస్కృతి బీటా వెర్షన్‌ను గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆవిష్కరించింది. ఆది కర్మయోగి అభియాన్ జాతీయ సదస్సు సందర్భంగా గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే ఈ వేదికను అధికారికంగా ప్రారంభించారు. గిరిజన సంస్కృతి, వారసత్వ సంరక్షణ, ప్రచారం కోసం కొత్త డిజిటల్ యుగాన్ని ఆవిష్కరించారు. ఆది సంస్కృతిని ప్రపంచంలోని మొట్టమొదటి డిజిటల్ విశ్వవిద్యాలయంగా, గిరిజన సమాజాల సంస్కృతి, సాంప్రదాయ జ్ఞానాన్ని సంరక్షించడానికి, ప్రోత్సహించడానికి, గిరిజన కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రపంచం యాక్సెస్ చేయడానికి ఆన్‌లైన్ మార్కెట్‌గా భావిస్తున్నారు. ఈ వేదిక మూడు ప్రధాన భాగాలను ఏకీకృతంచేస్తుంది. ప్రస్తుతంగిరిజననృత్యం, చిత్రలేఖనం, చేతిపనులు, సంగీతం, జానపదకథలపై45లీనమయ్యేకోర్సు లనుఅందిస్తోంది. పెయింటింగ్‌లు, నృత్యం, దుస్తులు, ఆది సంస్కృతిని రాష్ట్ర గిరిజన పరిశోధనా సంస్థలతో సన్నిహిత భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. దాని అభివృద్ధిలో అట్టడుగు స్థాయి భాగస్వామ్యం, ప్రామాణికత, కలయికను నిర్ధారిస్తుంది. మొదటి దశలో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మేఘాలయ, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో ప్రారంభించారు. అయా రాష్ట్రాలకు చెందిన గి



గిరిజన కళారూపాల డాక్యుమెంటేషన్, కంటెంట్ క్యూరేషన్, డిజిటల్ మ్యాపింగ్‌కు దోహదపడ్డాయి. ఈ సమిష్టి ప్రయత్నం భారతదేశ గిరిజన వారసత్వం యొక్క వైవిధ్యం మరియు గొప్పతనాన్ని ప్రతిబింబించే వేదికకు పునాది వేసింది. షెడ్యూల్డ్ తెగల అభ్యున్నతికి, వారి వారసత్వ పరిరక్షణకు మంత్రిత్వ శాఖ చేస్తున్న నిరంతర ప్రయత్నాలను కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే వివరించారు. గిరిజన భాషలకు ఆధారిత అనువాదకుడైన ఆది వాణిని గతంలో ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. అలాంటి సాధనాలు త్వరలో ప్రజాస్వామ్య వేదికలు, సంస్థలలో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. "శిక్ష నుండి సంపద నుండి హాత్ వరకు-ఆది సంస్కృతి అనేది సంరక్షణ, జ్ఞాన భాగస్వామ్యం, సాధికారత కోసం ఒక సమగ్ర వేదిక అని ఆయన అన్నారు. ఇది గిరిజన సమాజాలు, వారి సంస్కృతి, విరాసత్ గురించి వైవిధ్యభరితమైన జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. కళారూపాల రిపోజిటరీగా పనిచేస్తుంది. దీని ప్రారంభంతో, ఎవరైనా ఇప్పుడుగిరిజన సంస్కృతి, వారసత్వం, జీవనోపాధి నిధితో కనెక్ట్ అవ్వవచ్చు."అని కేంద్ర మంత్రిచేశారు.

# కూలీ ఓటీటీ రిలీజ్ చిత్రాన్ని ఎప్పుడు, ఎక్కడ చూడాలి

**టాలీవుడ్, సెప్టెంబర్11:**రజినీకాంత్ కొత్త యాక్షన్ థ్రిల్లర్ కూలీ తీయబడిన సినిమా రిలీజ్‌కి ఒక నెలలో డిజిటల్ జర్నీ మొదలుపెట్టింది. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రైమ్ వీడియోలో స్ట్రీమ్ అవుతోంది. కూలీ కథ తెలంగాణ, విశాఖపట్నం డాక్స్ నేపథ్యంలో సాగిన కథలో దేవ అనే మాజీ కూలీ తిరిగి తిరుగుబాటు కుమారి, తన స్నేహితుడి అనుమానాస్పద మరణాన్ని అనుసరిస్తూ ఒక ప్రమాదకర స్మగ్లింగ్ సిండికేట్‌ను బయటపడతాడు. న్యాయం కోసంచేసే ఆయనపోరాటం, గత స్మృతుల రూట్లతో కలిసినప్పుడు, దేవ సమరంలో న్యాయం, భక్తి, బతుకు, తిరుగుబాటు అన్నింటికీ మెల్లగాఎదుర్కోవాలి. స్టార్స్ మరియు ఇతర వివరాలురజినీకాంత్ 74 ఏళ్ల వయసులో కూడా స్క్రీన్‌పై తన వ్యక్తిత్వంతో ప్రేక్షకులను మాంత్రికంగా ఆకర్షిస్తున్నారు. రజినీకాంత్ మాత్రమే ఈ సినిమాకు ప్రత్యేక హీట్ అందిస్తారు. మేటా రిఫరెన్సులు, సిగరెట్ ట్విర్ల్స్ వంటి సైన్‌చర్ స్టైల్స్‌లో ఆయన ప్రత్యేక ప్రతిభ చూపించారు. రజినీకాంత్‌తోపాటు, ఉపేంద్ర, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, శృతి హాసన్ నటించారు. నాగార్జున ప్రతిపక్ష పాత్రలో కనిపించి, ఆమిర్‌ఖాన్ స్పెషల్ కామియోలో ఉన్నారు. సినిమా ఆగస్ట్ 14న థియేటర్లలో రిలీజ్ అయింది. భారతీయ బాక్స్ ఆఫీస్‌లో 336.2 కోట్ల ఆదాయం సాధించింది. డొమెస్టిక్ బాక్స్ ఆఫీస్‌లో 284.47 కోట్ల నెట్ వసూలు లభించింది. ప్రపంచవ్యాప్తంగా 514.65 కోట్ల ఆదాయం సాధించింది. ఇతర వివరాలు రజినీకాంత్‌హీరోగా 171వ సినిమా ఇది, మరియు లోకేశ్ కనగరాజ్‌తో ఆయనమొదటికలయిక. సన్‌పిక్చర్స్ బ్యాక్‌అప్, పెన్ స్టూడియోస్ డిస్ట్రిబ్యూషన్. ఈ సినిమాతో పాటు అయాన్ ముకర్జీ వార్ 2కూడా విడుదల అయింది, ప్రధాన పాత్రల్లో హృతిక్ రోషన్ మరియు జూనియర్ ఎన్టీఆర్ నటించారు.




# తెలుసు కదా టీజర్ విడుదల




**టాలీవుడ్, సెప్టెంబర్11:** టాలీవుడ్ యువతరాన్ని తన ప్రత్యేక నటనతో అలరించే హీరో సిద్దు జొన్నలగడ్డ మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో రూపొందుతున్న తాజా చిత్రం తెలుసు కదా ప్రస్తుతం సినీ వర్గాల్లో మంచి హంగామా సృష్టిస్తోంది. ఈ చిత్రానికి కథ, కథన రూపకల్పనతో పాటు దర్శకత్వం వహిస్తున్నది ప్రముఖ రచయిత కోన వెంకట్ సోదరి నీరజ కోన. ఇప్పటివరకు స్టైలిష్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, స్క్రిప్ట్ కన్సల్టెంట్‌గా ఇండస్ట్రీలో పేరుపొందిన ఆమె ఇప్పుడు తొలిసారి దర్శకురాలిగా ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కథానాయికలుగా నటించబోతున్నారు ఈ ప్రాజెక్ట్‌తోనే ఆమె కొత్తగా తన ప్రతిభను నిరూపించుకోవాలని సంకల్పించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి, టాలీవుడ్ బ్యూటీ రాశి ఖన్నా కథానాయికలుగా నటించబోతున్నారు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి యువరాజ్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. సినిమా ప్రమోషన్లను అక్టోబర్‌లో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్ర బృందం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా తాజాగా సినిమా టీజర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ఈ టీజర్‌లో సిద్దు మరోసారి తనదైన శైలి డైలాగ్ డెలివరీతో, ఎనర్జీతో ఆకట్టుకున్నారు. టీజర్ విడుదల చేయడంతో సినిమా ప్రచార కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

# కిష్కింధపురి ప్రీమియర్ టాక్-థ్రిల్లర్, హారర్ ఎలిమెంట్స్‌తో పాజిటివ్ టాక్

**టాలీవుడ్, సెప్టెంబర్11:**క్లాస్టీ సినిమాల హీరోగా పేరుగాంచిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించిన కిష్కింధపురి రేపు (సెప్టెంబర్ 12) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సాహు గారపాటి షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై నిర్మించారు. హారర్ థ్రిల్లర్ జానర్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచిఅంచనాలుఏర్పడ్డాయి. నిన్నరాత్రి హైదరాబాద్‌లో నిప్రసాద్/ మల్టీప్లెక్స్‌లో ప్రీమియర్ షో నిర్వహించగా, చిత్రబృందంతో పాటు కొద్దిమంది మాత్రమే హాజరయ్యారు. సినిమాచూసిన వారి టాక్ ప్రకారం-సినిమా వ్యవధి 2 గంటల 5 నిమిషాలు. దర్శకుడు అనవసర హంగులు లేకుండా, పాయింట్‌కి కట్టుబడి కథను బలంగా నడిపించాడు. ఫస్ట్ హాఫ్ కాస్త నెమ్మదిగా సాగినప్పటికీ, సెకండ్‌హాఫ్‌లో హారర్ ఎలిమెంట్స్ పీక్స్ కిచేరుకున్నాయి. దెయ్యం పాత్రలో అనుపమ నటన అద్భుతంగా ఉందని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. తమిళ నటుడు శాండ పాత్ర, క్లైమాక్స్‌లో తెప్పించిన గూస్‌బమ్స్ ప్రత్యేక ఆకర్షణ. ముఖ్యంగా చివర్లో ఇచ్చిన ట్విస్ట్ పార్ట్ 2 పై ఆసక్తిని పెంచింది. సినిమాకి మరొక పెద్ద బలంఎం. ఆర్. రాజాకృష్ణన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్. డాల్బీ అట్మాస్‌లో ఇచ్చిన సౌండింగ్ థియేటర్‌లో భయానక వాతావరణాన్ని సృష్టించిందని చెబుతున్నారు. అయితే, కొన్ని సన్నివేశాల్లో సౌండ్‌కాస్త ఎక్కువగా ఉందనికూడాఅభిప్రాయం. మొత్తానికి చూస్తే, కిష్కింధపురి భయపెట్టే హారర్, ఉత్కంఠ రేపేథ్రిల్లర్ ఎపిసోడ్స్ తోప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లోకూర్చోబెట్టేలాఉందనిటాక్. బెల్లంకొండ ఫస్ట్ టైమ్ ఈతరహాజానర్‌లో చేసినప్రయోగం హిట్ అవుతుందనే నమ్మకం పెరుగుతోంది.




# ఒకే ఫ్రేమ్ లో పవర్ హౌస్ స్టార్లు కలుసుకున్నారు

**టాలీవుడ్, సెప్టెంబర్11:**హైదరాబాద్ ఫిల్మ్ స్టూడియోలో ఇద్దరు పవర్ హౌస్ స్టార్లు కలుసుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్‌ని కలుసుకున్న మూమెంట్ రెండు యూనిట్లకూ ఎనర్జీని నింపింది. చిరంజీవి ప్రస్తుతం హైదరాబాద్లో అనిల్ రావిపూడి దర్శకత్వంలో"మన శంకరవర ప్రసాద్ గారు కోసం ఒక కలర్ ఫుల్ పాట చిత్రీకరణలో ఉన్నారు. మెగాస్టార్, నయనతారలపై ఈ సాంగ్ షూట్ చేస్తున్నారు. అదే కాంప్లెక్స్‌లోని సమీపంలో విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కలిసి చేస్తున్న హైఆక్టేన్ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఇందులో టబు కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇలా రెండు టీమ్లు కలుసుకోవడంతో హార్ట్‌వార్మింగ్ క్రాస్‌ఓవర్గా మారిపోయింది. షూటింగ్ మధ్యలో స్టార్స్ కలుసుకోవడంతో సెట్లో మరింత ఎనర్జీ పెరిగింది. విజువల్ కాంట్రాస్ట్ కూడా ఫ్యాన్స్కి విజువల్ ఫీస్ట్గా మారింది. చిరంజీవి స్టైలిష్ సూట్లో చరిస్మాటిక్ గా కనిపిస్తే, విజయ్ సేతుపతి తన సిగ్నేచర్ స్టైల్లో లుంగీ లుక్తో కూల్గా కనిపించారు. ఫోటోలో చిరంజీవి-విజయ్ సేతుపతితో పాటు డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, పూరి జగన్నాథ్, అలాగే చార్మీ కౌర్, బ్రహ్మాజీ, విటివి గణేష్ కూడా హ్యాపీ స్మైల్స్ కనిపించారు. నయనతార, టబు ప్రెజెన్స్ కూడా ఆ మూమెంట్ కె స్టార్ స్టడెడ్ ఆరా యాడ్ చేసింది. మన శంకర వర ప్రసాద్ గారు 2026 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్కి రెడీ అవుతుంటే, విజయ్ సేతుపతి-పూరి జగన్నాథ్ యాక్షన్ ఎంటర్టైనర్ 2026 ఆరంభంలో థియేటర్లలోకి రావడానికి ప్లాన్ చేస్తున్నారు.

